

హౌసింగ్ లక్ష్యాలు చేరుకోవాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక పరిధిలోని జగనన్న హౌసింగ్‌కాలనీ లేఅవుట్లలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధించి ఈ వారాంతానికి నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా సూపర్వైజర్ అధికారులు కషి చేయాలని కమిషనర్ డాక్టర్ అరుణ చెప్పారు. సోమవారం హౌసింగ్ సూపర్వైజర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్టేజ్ కన్వర్షన్, నిర్మాణాలు పూర్తిచేయడానికి సంబంధించి గతవారం లక్ష్యాలను అధికారుల వారీగా సమీక్షించారు. ఈశనివారానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను వందశాతం పూర్తిచేసేలా ప్రణాళికబద్ధంగా పనిచేయాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ ధనలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

అడుగడుగునా జన నీరాజనం

ఉత్సాహంగా యువగళం పాదయాత్ర


చిత్తూరు నగరంలో పాదయాత్రలో భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్
యువగళం.. మన గళం.. ప్రజాబలం.. అంటూ తెలుగుదేశం యువనేత నారా లోకేష్ పాదయాత్ర సాగింది. ఆంక్షలు అడ్డుకుంలను ఎదుర్కొని 11వ రోజు ఆదివారం సాయంత్రానికి చిత్తూరు చేరుకుంది. పది రోజుల పాటు 130.6కిలోమీటర్లు కుప్పం, పలమనేరు, బంగారుపాళ్యం, పూతలపట్టు నియోజవర్గాల్లో అడుగడుగునా నీరాంజనాలు పడుతున్న ప్రజల మధ్య నారా లోకేష్ పాదయాత్ర సాగింది. పాదయాత్ర 100కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా బంగారుపాళ్యం వద్ద శిలాఫలకం ఏర్పాటు చేశారు. సోమవారం చిత్తూరు నియోజకవర్గం మంగసముద్రం నుండీ ఉదయం 8 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. టిడిపి చిత్తూరు నియోజవర్గ అధ్యక్షురాలు కఠారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షులు కాజూరు బాలాజి, జిల్లా నాయకులు అమరనాథరెడ్డి, దొరబాబు, యువనాయకులు వసంత్‌కుమార్ లోకేష్ వెంట నడిచారు. మంగసముద్రం బీడీ కాలనీలోని బీడీ కార్మికులతో నారాలోకేష్ ముఖాముఖి నిర్వహించి బీడీ కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. సంతపేటలో స్థానికులు, నాయకులు పాదయాత్ర బృందానికి భారీ స్వాగతం పలికారు. పాత జిల్లాకోర్టు వద్ద న్యాయవాదులు లోకేష్‌ను కలసి న్యాయవాదుల సమస్యలను వినవించారు. గాంధీ విగ్రహం వద్ద తెలుగుదేశం యువ నాయకులు వసంత్‌కుమార్ లోకేష్‌కు భారీ స్వాగతం పలికారు. ఎంఎస్ఆర్, గ్రీమ్స్‌పేట కూడళ్లల్లో యువగళం పాదయాత్రకు జనం భారీగా పాల్గొనడంతో ప్రజలను పలకరిస్తూ చిరునవ్వులతో నారా లోకేష్ పాదయాత్ర సాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్ద ముస్లీం పెద్దలతో మాట్లాడి మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెసుకున్నారు. వేలూరు రోడ్డులోని అమర రాజా ప్రాంగణంలో మహిళతో ముఖాముఖి నిర్వహించి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెసుకున్న నారాలోకేష్ మాట్లాడుతూ జగన్ రాక్షసపాలనలో మహిళలకు రక్షణ కరువైందని, హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న జగన్ పాలనకు చమరగీతం పాడాలని పిలుపునిచ్చారు. అమర రాజా ప్రాంగణంలో కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత మధ్యాహ్నం 2గంటలకు పాదయాత్ర పునఃప్రారంభించారు. గాంధీ విగ్రహం మీదుగా సాగిన పాదయాత్రలో టిఎన్ఎస్ఎఫ్ నేతృత్వంలో పిసిఆర్ సర్కిల్ వద్ద విద్యార్థులు స్వాగతం పలికారు. తెలుగుదేశం జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఫీటర్ నాయకత్వంలో ఎస్సీ సామాజికవర్గలతో నారాలోకేష్ బేటీ నిర్వహించి ఎస్సీల అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం నిర్వీయం చేయడంతో పాటు ఎస్సీ కార్పొరేషన్‌కు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం ఎస్సీలకు అభివృద్ధి కోసం రుణాల మంజూరు, వాహనాలను మంజురు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో దళిత, గిరిజనులు చంద్రబాబు నాయకత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. అడుగడునా ప్రజల నీరాంజనాలతో లోకేష్ యువగళం పాదయాత్ర చిత్తూరు నగరంలో సాగింది. నారా లోకేష్ పాదయాత్రను సాగే రహదారి వెంబడీ తెలుగుదేశం నాయకులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.


మహిళా కార్యకర్తలకు కరచాలనం చేస్తున్న లోకేష్

కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

- ఇచ్చిన హామీలు అమలు చేయాలి: సిఐటియు
- భారీగా కదం తొక్కిన అంగన్వాడీలు


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్ర

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:
రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వద్ద జిల్లాలోని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో భారీగా అంగన్వాడీలు కదం తొక్కారు. ఈ సందర్భంగా జరిగిన మహాధర్నాకు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి.లలిత అధ్యక్షత వహించారు. ఈ మహా ధర్నానుద్దేశించి యూనియన్ ప్రధాన కార్యదర్శి షకీల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా పేస్ యాప్‌ను ప్రవేశపెట్టడం దుర్మార్గమని అన్నారు. అన్నిరకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇతర పనులు చేస్తున్నప్పటికీ తనిఖీల పేరుతో అంగన్వాడీలను వేధింపులు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి సక్రమంగా అమలు చేయకుండా అంగన్వాడీలు మెనూ ఎలా అమలు చేయాలని, ఇది అధికారులకు ప్రభుత్వానికి తెలీదా అని ధ్వజమెత్తారు. పై నుండి చేస్తున్న తప్పును కింది స్థాయి వర్కర్లపై మోపడం భావ్యమా అని ప్రశ్నించారు. పేద మహిళలకు, గర్భిణీలకు పిల్లలకు అన్నిరకాల సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నది అంగన్వాడీలేనన్నారు. మరి అలాంటి వారిపై కక్షసాధింపు చర్యలు ఏమిటని ప్రశ్నించారు. కుప్పం ప్రాజెక్టులో అంగన్వాడీలను వేధిస్తున్న సిడిపిఓపై ఎందుకు చర్యలు తీసుకోలేదని జిల్లా ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్‌గా గుర్తించాలని, హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు ఎంత తీవ్రంగా ఉన్నాయో ఇక్కడ హాజరైన అంగన్వాడీలను చూస్తే అర్థం కాదా అని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చిత్తూరు జిల్లాలోని అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు.

అంగన్వాడీ ధర్నాకు సిఐటియు మద్దతు..
సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు పి.చైతన్య, కె.సురేంద్రన్, వాడ గంగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్లక్ష్యం చేయడం దారుణమని అన్నారు. మొన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే ఐసిడిఎస్‌కి ఏమాత్రం నిధులు కేటాయించలేదని దీనిని బట్టి చూస్తేనే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచకుండా రాష్ట్రప్రభుత్వాలు మీద తోసేయడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వస్తే తెలంగాణ కంటే ఎక్కువగా అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని చెప్పి దాని ఊసే ఎత్తకపోవడం సిగ్గుగా లేదా అని ధ్వజమెత్తారు. మాటిస్తే మడం తిప్పనని చెప్పిన వారికి ఇప్పుడు గుర్తులేదా... ఇలాంటి వారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఆలోచించకపోతే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ధర్నాకు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి.రమణ మద్దతు ప్రకటించారు. అంగన్వాడీ జిల్లా నాయకులు సుజిని, జమున, శ్యామల, ప్రమీల, పద్మ, కల్పన, ధనకోటి, సుమతి, బుజ్జి, అనిత, మమత భారీ స్థాయిలో అంగన్వాడీ వర్కర్స్ మినీ వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు.


కలెక్టరేట్ మహాధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలు

ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పి రిషాంత్‌రెడ్డి తెలిపారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులను ఎస్పీ నేరుగా అర్జీదారుల నుంచి స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ పి.జగదీష్‌లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. మొత్తం 15 ఫిర్యాదులు రాగా ఇందులో చీటింగ్ -2, భర్త వేధింపులు - 4, ఆస్తి తగాదాలు -5, కుటుంబతగాదాలు - 4 ఉన్నాయి. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏఆర్‌జి.నాగేశ్వరరావు, ఎస్‌బి డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, నీలకంటేశ్వరరెడ్డి, మధు పాల్గొన్నారు.


స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పి

వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో భాగంగా వచ్చే వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించాలని నగర కమిషనర్ జె.అరుణ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నగరవాసుల నుంచి వినతులు స్వీకరించారు. కైలాసపురంలోని శ్మశానవాటికలో గ్యాస్ క్రిమిటోరియం పనులు వేగవంతం చేయించాలని చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ వారు వినతిపత్రం సమర్పించారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 7 వినతులు అందగా.. ఇందులో ఇంజనీరింగ్ -4, టీపీవో-2, రెవెన్యూ -1 చొప్పున అందాయి. వీటిని ఆన్లైన్లో నమోదు చేసి సంబంధిత విభాగాలకు అందించారు. ఏ వారం అందిన వినతులు ఆ వారాంతానికి పరిష్కరించి నివేదికలు సమర్పించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.


అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్ అరుణ

పేదప్రజలను విస్మరిస్తే పతనం తప్పదు

సిపిఐ రాష్ట్ర నాయకులు రామానాయుడు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన జగనన్న ఇండ్లు పూర్తి చేయడానికి రూ.5లక్షల చొప్పున తక్షణం విడుదల చేయాలని లేకుంటే అసెంబ్లీ ముట్టడికైనా సిద్ధమని సిపిఐ రాష్ట్ర వర్గ సభ్యులు ఎ.రామానాయుడు హెచ్చరించారు. సోమవారం సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగనన్న ఇండ్లకు ఐదు లక్షలకు పెంచాలని చేపట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఇండ్ల నిర్మాణం గత నాలుగు సంవత్సరాలగా నత్తనడకన నిర్మాణం కొనసాగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం చాలీచాలని నిధులు కేటాయించడం ప్రభుత్వనికి పేదలపట్ల నిర్లక్ష్యమని పేర్కొన్నారు. పేదలకు ఇంటి నిర్మాణానికి ఒక సెంటు స్థలం కేటాయించడం ఏ మాత్రం భావ్యంకాదని కనీసం మూడు సెంట్లు కేటాయించాలని విన్నవించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని పేర్కొన్నారు. ర్మాణంకోసం కేటాయించిన రూ.1.8లక్షలు సరిపోవట్లేదని ఆమొత్తం పునాదులకే పరిమితమైందని రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

వీఓఏల ఉపాధి దెబ్బతీసే

మెర్జ్ విధానాన్ని రద్దు చేయాలి

కలెక్టర్, డీఆర్డీఏ పీడీలకు సిఐటియు వినతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా చిత్తూరు జిల్లాలో వీఓఏలను ఇంటికి పంపించే సాకుతో మెర్జ్ అమలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. అనంతరం కలెక్టర్, డీఆర్డీఏ పీడీలకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా వీఓఏల యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ వీవోఏ లను మెర్జ్ చేయడం వలన జిల్లాలో 200మంది ఉపాధి కోల్పోతారని దీనిని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్కులర్ 64రద్దు చేయాలని చేసిన ఆందోళన పోరాటాల ఫలితంగా వెనక్కి తగ్గిన ప్రభుత్వం ప్రస్తుతం మళ్లీ తెరపైకి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. గత 20సంవత్సరాలుగా పనిచేస్తున్న వీవోఏలపై ఎందుకు కక్షసాధింపు అని అన్నారు. ప్రభుత్వాలు చెప్తున్న అన్నిరకాల పనులు చేస్తున్నప్పటికీ వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. వేధింపులు తట్టుకోలేక ఇప్పటికే అనేకమంది వీవోఏలు ప్రాణాలతో చెలగాటం ఆడటం సబబు కాదని అన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో ముందుకు రాని అధికారులు చిత్తూరు జిల్లాలో మెర్జ్ చేయడానికి ఎందుకు అత్యుత్సాహం చూపుతున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా మెర్జ్ చేయడం మానుకొని వీవోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. మూడు సంవత్సరాల కాలపరిమితిని రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్రన్, సంఘం జిల్లా అధ్యక్షులు జీను రాజశేఖర్, కార్యదర్శి పి.నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాబు, దేవ, శేషాద్రి, శ్రీధర్, రేఖ, రాధా, జగన్ తదితరులు పాల్గొన్నారు.


డిఆర్‌డిఎ పిడికి వినతిపత్రం ఇస్తున్న వీవోఏలు, సిఐటియు నాయకులు


స్పందనకు 191అర్జీలు


స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 191 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూశాఖకు సంబంధించి 133, డిఆర్‌డిఎ 40, హౌసింగ్‌శాఖ 5, వైద్య మరియు ఆరోగ్య శాఖ 2, నగర పాలక సంస్థ 1, డ్వామా 2, ఉపాధి కల్పన 1, వికలాంగుల శాఖ 1, పంచాయతీ శాఖ 1, స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ 1, జిల్లా సైనిక్ వెల్ఫేర్ శాఖ 1,ఇతరులు 3, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జెసి, డిఆర్‌ఓకి తమ వినతులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీల మీద తరచూ సమీక్షిస్తున్నారని, జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకని పరిష్కరించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.

ప్రైవేట్ ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల డిమాండ్



ప్రజాశక్తి- పలమనేరు: ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డి తెలిపారు. సోమవారం పలమనేరు పట్టణంలోని ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులతో ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల కోసమే కాకుండా ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మెరుగైన సేవలు ప్రభుత్వం నుంచి అందేలా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు దీటుగా ప్రైవేటు పాఠశాలల్లోని ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, 70 శాతం పైగా ఉన్న విద్యాసంస్థల్లో అధ్యాపకులుగా పనిచేయడం జరుగుతోందన్నారు. ఉన్నత చదువులు చదివిన వీరికి అన్‌స్కిల్డ్ లేబర్‌కు ఉన్న కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు సైతం ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, ఈపిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం వర్తింప జేస్తుందని కానీ ప్రైవేట్ ఉపాధ్యాయులకు కనీసం ఉద్యోగ భద్రత లేకుండా భయం భయంగా పనిచేసే పరిస్థితి దాపురించిందని అన్నారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ నేడు ప్రభుత్వ గుర్తింపు ఉందని వారికి యుడైస్ కోడ్ ఇచ్చారని దాని ఆధారంగా ఆ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల అందరి పేర్లను ప్రభుత్వం తమ వెబ్సైట్‌లో నమోదు చేయాలన్నారు. నమోదైన ఉపాధ్యాయులు అందరికీ ప్రభుత్వం గుర్తింపు నంబర్ ఇవ్వాలని, ఆ ఉపాధ్యాయులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఈపిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ వాణిని శాసన మండలిలో ఇప్పటికే వినిపించామని గుర్తుచేశారు. నిరంతరం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న తమకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిఐటియు నాయకులు గిరిధర్ గుప్తా, సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబుల రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వర్, ఎల్ఐసి నాయకులు కుమారస్వామిరెడ్డి, యుగంధర్, మునిరాజులు, బిఎస్ఎన్ఎల్ నాయకులు సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

పనులలో పురోగతిని పెంచండి: కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అత్యంత ప్రాధాన్యతా పనుల పురోగతిలో వేగంపెంచాలని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా జరుగుతున్న పనుల పురోగతిపై ఎంపిడిఓలు, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, తదితర సంబంధిత శాఖల ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా అత్యంత ప్రాధాన్యత పనులను చేపట్టేందుకు ప్రతి సచివాలయ పరిధిలో రూ.20లక్షలతో పనులు మంజూరు చేయడం జరుగుతున్నదని ఈ పనులకు సంబంధించి పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ట్రాన్స్కో అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి పనిచేయాలని అన్నారు. అలాగే సచివాలయ పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకొని పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 612 సచివాలయాలు ఉండగా 349 సచివాలయాల పరిధిలో ఈకార్యక్రమం జరుగుతోందని, 336 సచివాలయాల పరిధిలో 2173 పనులు అప్లోడ్ చేయగా 2073 పనులకు పరిపాలన అనుమతులు రూ.6,393.26లక్షలతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో 268 పనులు పూర్తికాగా, 1089 పనులు పురోగతిలో కలవని, మిగిలిన పనులను కూడా వెంటనే ప్రారంభించాలని అన్నారు. పూర్తి అయిన పనుల పిల్లలను సిఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. జిల్లాలో ఈ పనుల పురోగతిలో వెనుకబడిన మండలాలు పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేసేందుకు, కోర్టు కేసులు ఉన్న చోట సమస్యను పరిష్కారానికి అధికారులు చొరవగా చూపాలనన్నారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఎస్‌సిలు చంద్రశేఖర్‌రెడ్డి, నాగజ్యోతి సిపిఓ ఉమాదేవి, ట్రాన్స్కో ఎస్ఈ శ్రీహరి అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధే సిఎం లక్ష్యం: ఎమ్మెల్యే



ప్రజాశక్తి- వికోట: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభివద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. మండలంలోని ముదరందొడ్డి పంచాయతీలోని సుద్దులకుప్పం సచివాలయ పరిధిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. స్థానిక సర్పంచ్ దామోదర్ ఆధ్వర్యంలో వారికి స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా సుద్దులకుప్పం గ్రామంలోని ప్రతిగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాలు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించి లబ్ధిదారులకు కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మహిళలు జగనన్న ప్రభుత్వంలో తమకు ఎలాంటి కష్టాలు లేవని ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అందుతున్నాయని వారి దష్టికి తీసుకువచ్చారు. అర్హులైన లబ్ధిదారులకు జగనన్న పక్కాగహాలు మంజూరు చేయాలని వారి దష్టికి తీసుకురాగా సత్వరం సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించే చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ ఎపిఓ అశోక్ రెడ్డిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీంఖాన్, జిల్లా పరిషత్ సలహా మండలి సభ్యులు గౌస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధి కమిటీ అధ్యక్షులు అమర్నాథ్, ముదరందొడ్డి సింగిల్ విండో అధ్యక్షులు గోపిరెడ్డి, రెస్కో డైరెక్టర్ భూపతి యాదవ్, ఎంపీడీవో బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

డీఐజీచే తిరుపతి జిల్లా పోలీస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జిల్లాల పునర్విభజనలో భాగంగా నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో మొట్టమొదటిసారిగా తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి సహకారంతో పోలీసు అధికారుల సంఘం వారు రూపొందించిన 2023 పోలీసు డైరీ ని,క్యాలెండర్ ను అనంతపురం రేంజ్ డీఐజీ రవి ప్రకాష్ ఆవిష్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది అందరికీ ఉపయోగపడే విధముగా జిల్లా సమాచారం, సెలవులు, భద్రత ఆరోగ్య భద్రత, సర్వీసు రూల్స్, పోలీసు కానిస్టేబుల్ విధులు, అధికారాలు, ప్రవర్తన నియమావళి, ఉద్యోగ విరమణ సర్వీసులో ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన ప్రయోజనాలు, కారుణ్య నియామకాలు, పథకాలు, స్కాలర్షిప్పు, పోలీసు శాలరీ ప్యాకేజ్ ప్రయోజనాలు, జిల్లా పోలీసు స్టేషన్ అధికారుల ఫోన్ నంబర్లు మొదలగు విషయాల గురించి ఎస్పీ సూచనల మేరకు అసోసియేషన్ వారు డైరీలో విపులంగా పొందుపరిచారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ విమల కుమారి, వెస్ట్ డీఎస్పీ నరసప్ప, యూనివర్సిటీ సీఐ రవీంద్రనాథ్, పోలీసు అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమశేఖర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ శంకర్ రెడ్డి ట్రెజరర్ కామరాజు, పురుషోత్తంనాయుడు, గౌరవ అధ్యక్షుడు, సలహాదారు, మునిరత్నం, ప్రసాద్ రాజు, సంఘ సభ్యులు రవి మీనాక్షి, నీరజ, బేబీ కుమారి పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ విడుదల



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ సేవల బుక్‌లెట్‌ను సోమవారం తమ కార్యాలయంలో టిటిడి జెఈఓ వీరబ్రహ్మం ఆవిష్కరించారు. ఆలయంలో ఫిబ్రవరి 11 నుంచి 20వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



ప్రజాశక్తి తిరుపతి సిటీ: ఆదానిని వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం సర్కిల్ వద్దనున్న ఎస్బీఐ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ చింతా మోహన్ మాట్లాడుతూ ఆదాని ఆర్థిక కుంభకోణాలపై విచారణ చేపట్టాలన్నారు. ఆదాని కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ పతనమైందన్నారు. ఆయన పెద్ద చదవరి కాదని, ఇంటర్ చదివిన వ్యక్తి అత్యంత సంపన్నుడిగా ఎలా ఎదిగాడని ప్రశ్నించారు. మన దేశాన్ని ఏలే ప్రభుత్వ పెద్దల అండదండలు ఆదానికి ఉందని, ప్రధానిని రోజూ ఆదాని కలిసి చెవులు కొరుకుతుంటాడని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థల్లో ఒకటైన ఎస్బీఐని దేశాన్ని ఏలే పెద్దలు నాశనం చేశారని తెలిపారు. పేదల గుండెల్లో ఇందిరమ్మ ఉందని, కాంగ్రెస్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ రవి, పిసిసి కార్యదర్శి యార్లపల్లి గోపి గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకులు శాంతి యాదవ్, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు



ప్రజాశక్తి -పాలసముద్రం: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్ తెలిపారు. సోమవారం బలిజెంట్గా-షోలింగర్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీలు చేపట్టారు. మద్యం మత్తుతో నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని..చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోయి కుటుంబాల్లో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

గ్రీవెన్స్‌డేలో అర్జీల వెల్లువ



ప్రజాశక్తి-గంగవరం: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా సుమారు వందమంది అర్జీలు అందించారు. తహశీల్దార్ అమర్నాథ్ ప్రతిఒక్కరి అర్జీలు పరిశీలించి వారి ప్రాంతానికి చెందిన వీఆర్వోకు అర్జీని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అన్ని పంచాయతీల వీఆర్వోలు, వీఆర్ఏలను సమావేశపరిచి మండలంలోని భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. ప్రతి ఒక్కరూ తనకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించాలని సూచించారు.

సభ్యత్వం నమోదు చేసుకోండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జన సైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా, ప్రమాదవశాత్తు గాయపడిన వారిని ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 10 నుంచి 28వ తేదీ వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఇప్పటివరకు సభ్యత్వం తీసుకోని వారు నూతన సభ్యత్వం తీసుకోవాలని, ఇదివరకే చేసుకున్న వారు రెన్యువల్ చేసుకోవాలని కోరారు.

యువగళం విజయవంతం చేద్దాం..!



ప్రజాశక్తి-సత్యవేడు రూరల్: సత్యవేడు నియోజకవర్గంలో ఈనెల 14, 15,16వ తేదీల్లో జరిగే లోకేష్ పాదయాత్రను అశేష జనవాహినితో పటిష్టంగా నిర్వహించాలని మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం సత్యవేడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయములో లోకేష్ బాబు పాదయాత్ర పై సమీక్ష సమావేశంలో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి, బిసి నాయకులు బీదా రవిచంద్ర యాదవ్, పార్లమెంటు అధ్యక్షులు బిసి నాయకులు నరసింహ యాదవ్, పార్లమెంటు కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే హేమలత, సత్యవేడు నియోజకవర్గం ఇన్‌ఛార్జి హెలెన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర సత్యవేడు నియోజకవర్గంలో ఈనెల 14, 15,16 తేదీల్లో జరుగుతుందని.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పరమశివం, పరంధామనాయుడు, సత్యవేడు నియోజకవర్గ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: రంగాపురం క్రాస్ వద్ద ఏర్పాటు చేస్తున్న ఈనెల 8న యువగళం పాదయాత్ర బహిరంగ సభ ఏర్పాట్లను జి.డి.నెల్లూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి భీమనేని చిట్టిబాబు పరిశీలించారు. కార్యక్రమంలో ఆముదాల పంచాయతీ పార్టీ అధ్యక్షులు కేశవులు నాయుడు, ఎస్సీ.సెల్ ప్రధాన కార్యదర్శి అరుళ్ నాథన్, సీనియర్ టిడిపి నాయకులు భక్తవత్సల నాయుడు, బాబు నాయుడు, చిత్తూరు పార్లమెంట్ రైతు కార్యదర్శి ప్రభాకర్ నాయుడు, నియోజకవర్గ వాణిజ్య విభాగ కార్యదర్శి రవినాయుడు, రేణుకాపురం చిట్టిబాబు, తులసి, ఆముదాల దళితవాడ విజయ్, గోవిందరజులు తదితరులు పాల్గొన్నారు.



గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు మండలంలో మాజీ మంత్రి నారా లోకేష్ ఈనెల 8వ తేదీ నుంచి పాదయాత్ర చేసే గ్రామాలను నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ చిట్టిబాబు నాయుడు, పార్లమెంట్ టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కష్ణమనాయుడు పరిశీలించారు. మండలంలో సోమవారం సమసి రెడ్డిపల్లి, మహాదేవ మంగళం, కడపగుంట, దేవళంమిట్ట గ్రామాల్లో స్థానిక నేతలతో పర్యటనపై చర్చించారు. కార్యక్రమంలో నేతలు శ్రీధర్ యాదవ్, దేవసుందరం, జ్యోతీశ్వర రెడ్డి , మోహన్ నాయుడు , నటరాజ్ మొదలి పాల్గొన్నారు.



వెదురుకుప్పం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ ఎస్.పర్వేజ్ అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో పర్వేజ్ మాట్లాడుతూ మండలంలో జరిగే పాదయాత్రను యువకులు, మైనార్టీ, మహిళలు,ఎస్సి, ఎస్టి లు పాల్గొని సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి,జీడి నెల్లూరు ముస్లిం మైనార్టీ ప్రెసిడెంట్ టి.నౌషద్, వైస్ ప్రెసిడెంట్ ఎస్. ముజీబ్,చిత్తూరు పార్లమెంట్ మెంబెర్ మహ్మద్ అలీ, మండల జనరల్ కార్యదర్శి దస్తగిరి, రసల్, సాబీర్, జిలాని బాషా తదితరులు పాల్గొన్నారు.

దళితులపై వేధింపులు.. తహశీల్దారుకు ఫిర్యాదు



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: డ్వాక్రాలోని దళితుల మహిళా గ్రూపులను వేధిస్తున్నట్టు సభ్యురాలు జయలక్ష్మి అన్నారు . సోమవారం స్పందనలో మండలంలోని గుండ్లకట్టమంచి గ్రామానికి చెందిన సభ్యురాలు వెలుగు సిసి హైమావతిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ గుండ్లకచ్చమంచి గ్రామంలో 32 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని.. 22 సంఘాలు దళిత సామాజిక వర్గానికి చెందినవని.. ఫిబ్రవరి రెండో తేదీన వీవో సమావేశంలో వెలుగు సిసి హైమావతి బ్యాంకు లింకేజీ లోన్‌కు, వీవో లోనుకు సిఫార్సు చేయమన్నా.. చేయకపోగా దళితులకు లోన్లు అవసరమా అని దళితులను కించపరుస్తూ మాట్లాడటంపై గ్రామంలో డ్వాక్రా సభ్యులందరూ ఒకతాటిపై కొచ్చి ఫిర్యాదు చేశారు. స్పందించిన తహశీల్దారు వెలుగు ఏపీఎం మీరాబాయికి విషయంపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వెలుగు సిసి పై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గుండ్ల కట్టమంచి డ్వాక్రా సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

టి.ఎన్.ఎస్.ఎఫ్ మండల కమిటీ అధ్యక్షులుగా మణికంఠన్



ప్రజాశక్తి-వెదురుకుప్పం: టి.ఎన్.ఎస్.ఎఫ్ కార్వేటినగరం మండల కమిటీ అధ్యక్షులుగా టి. మణికంఠన్‌ను ఎన్నుకున్నట్లు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం వారు మాట్లాడుతూ లోకేష్ బాబు పాదయాత్రను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా మండల ఉపాధ్యక్షులుగా ఎన్.చిరంజీవి,పి. సురేష్, ప్రధాన కార్యదర్శిగా ఎన్.పవన్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.అనంద్ కుమార్, ఎ.వాసు, ఎం.పవన్ కుమార్, కిరణ్ కుమార్, ఎస్.అజిత్, సి.పురుషోత్తంలను నియామకం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిడి నెల్లూరు బిసిసేల్ అధ్యక్షులు రవియాదవ్, మండల ఉపాధ్యక్షులు సోము, యువత అధ్యక్షులు మురళి, గ్రామకమిటి అధ్యక్షులు దాసరి గణేష్, సందని తదితరులు పాల్గొన్నారు.

నూతన విధానాలతో వ్యవసాయం సులభతరం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: నూతన సాంకేతిక విధానాలతో వ్యవసాయం సులభతరమని.. వ్యవసాయంలో డ్రోన్‌ను ఉపయోగించి మందులు పిచికారీ చేయడంతో తక్కువ ఖర్చుతో సమయం ఆదా అవుతుందని డాక్టర్ శ్రీనివాసులు. పేర్కొన్నారు. రాస్ కషి విజ్ఞాన కేంద్రం తిరుపతి వారు పుత్తూరు మండలంలోని తొరూరు గ్రామంలో వ్యవసాయంలో డ్రోన్‌లు ఉపయోగించి పురుగుమందుల పిచికారీపై అవగాహన కల్పించి ప్రదర్శన నిర్వహించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు సంబంధించి భారతీయ వ్యవసాయ పరశోధనా మండలి.. న్యూఢిల్లీ వారు వ్యవసాయ డ్రోన్‌ల వినియోగాన్ని రైతులకు చేరవేయడానికి రాస్ కషి విజ్ఞాన కేంద్రాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో రైతుల పొలాలలో డ్రోన్ వినియోగించి ప్రదర్శన క్షేత్రాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రోన్ వినియోగించి పిచికారీకి ఎకరాకు 6 నుంచి 8 నిమిషాల సమయం పడుతుందని, కేవలం 10 లీటర్ల నీరు ఎకరాకు సరిపోవడంతోపాటు సాధారణ పద్ధతిలో వినియోగించే మందులో 75 నుంచి 80 శాతం మందు సరిపోతుందన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు దివ్య, రాముకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకుడు మురళీ, రైతులు పాల్గొన్నారు.

సమైక్య స్ఫూర్తికి.. దేశ రాజ్యాంగం తార్కాణం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : విభిన్నమైన, పటిష్టమైన మన దేశ రాజ్యాంగం ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలందుకుంటోందని.. ఈ సమైక్య స్ఫూర్తి తో సంఘటిత దేశ భావనతో ఏటా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని సినీ హీరో, 100 డ్రీమ్స్ సంస్థ అధ్యక్షులు మాణ్యం కష్ణ పేర్కొన్నారు. శనివారం స్థానిక వేము కళాశాలలో 'యువ తరంగ్' కార్యక్రమాన్ని నిర్వహించారు. యువతకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాణ్యం కష్ణ మాట్లాడుతూ యువతకు, సాధారణ ప్రజానీకానికి చట్టాలపై, రాజ్యాంగం పౌరులకు కల్పిస్తున్న హక్కులు, బాధ్యతలపై ప్రజలను చైతన్య పరచాలనే లక్ష్యంతో యువతరంగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఆర్థిక సంస్కరణలు దేశ పురోగతికి దోహదం చేస్తుందని వెల్లడించారు. రాజ్యాంగ పత్ర తయారీలో అద్భుతమైన మేధా సంపన్నులు ఉండటం మన అదష్టమని వివరించారు. అసాధారణమైన నాటి స్త్రీలు, పురుషులు కొత్త ఉదయం కోసం ముందు నిలిచారని పేర్కొన్నారు. వారంతా ప్రతి అధికరణం, ప్రతి వాక్యం, ప్రతి పదం ప్రజల శ్రేయస్సుకు దోహదకారిగా ఉండాలన్న దష్టితో ప్రజల తరపున ఆలోచించి రాజ్యాంగ రూపకల్పన చేశారని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా నిర్మాణ సంఘానికి అధ్యక్షులుగా ఉండి రాజ్యాంగ పత్రానికి తుది రూపం ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్యం, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం మన గణతంత్రానికి పునాదిగా నిలుస్తున్నాయన్నారు. కార్యక్రమాలను రాయలసీమ వ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

ఎన్‌బీకేఆర్ఐఎస్టీలో బీటెక్ కోర్సులకు ఎన్‌బీఏ గుర్తింపు



ప్రజాశక్తి-కోట: స్థానిక ఎన్‌బీకేఆర్ఐఎస్టీ కళాశాలలో అందిస్తున్న బీటెక్ కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బీఏ) గుర్తింపు లభించినట్లు కళాశాల సంచాలకులు డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2022-23 నుంచి 2024-25 వరకు మూడేళ్లపాటు గుర్తింపు కొనసాగుతుందని తెలిపారు. గత సంవత్సరం నవంబర్‌లో దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాల నుంచి అనేక రంగాలలో నిష్ణాతులైన తొమ్మిది మంది ప్రొఫెసర్లు ప్రతి విభాగాన్ని నిశితంగా పరిశీలించి వారి నివేదికను ఢిల్లీలోని యన్.బి.ఏ ప్రధాన కార్యాలయానికి పంపినట్లు పేర్కొన్నారు. ఈ గుర్తింపును సాధించడంపై కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి కళాశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. సమావేశంలో వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం


ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని రొంటకుంట్ల గ్రామానికి చెందిన చిన్న పాపమ్మ పూరి గుడిసెను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటిచడంతో కాలిపోయింది. రూ.50 వేలు నగదు, తమ ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, రికార్డులు కాలిపోయాయని బాధితులు వాపోయారు.

బ్యాంకులకు ఆలస్యంగా వెళ్లకండి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేసే సూపర్‌వైజర్లు నగదు జమచేయడానికి బ్యాంకులకు ఆలస్యంగా వెళ్లరాదని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్‌స్పెక్టర్ గుంటూరు రామకష్ణ శాస్త్రి సిబ్బందిని హెచ్చరించారు. ఆయన సోమవారం చిన్నగొట్టిగల్లు మండలంలోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజుతో పాటు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

రామకుప్పం తహశీల్దారుగా మురళి



ప్రజాశక్తి-రామకుప్పం: రామకుప్పం నూతన తహశీల్దారుగా మురళి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇన్‌ఛార్జి తహశీల్దారుగా ఉన్న సురేష్‌బాబును పెరుమూరుకు బదిలీ చేశారు. గంగవరంలో విధులు నిర్వహిస్తున్న మురళిని ఉన్నత అధికారులు రామకుప్పం మండలం రెగ్యులర్ తహశీల్దారుగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలన్నారు. ఇసుక, బియ్యం, మద్యం, గంజాయి తదితర వంటి అక్రమాలను అరికడతామన్నారు.

ఇంటి నిర్మాణాలు వేగవంతం



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి

మండలంలోని లక్కనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలలో ప్రభుత్వం వారు అందించిన నూతన గృహాలను సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వీఆర్వో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం సోమవారం పరిశీలించి జగనన్న ప్రవేశపెట్టిన నూతన గృహాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

షెల్ కంపెనీల నివారణకు కేంద్ర ప్రభుత్వ చర్యలేవి?

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: షెల్ కంపెనీలతో తెలియకుండా వ్యాపారం నిర్వహించే సంస్థలను నిరోధించడానికి కేంద్ర ప్రభుత్వం ఏదైనా రక్షణ చర్యలను చేపట్టారా.. లేదా అని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి సోమవారం జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో ప్రశ్నించారు. షెల్ కంపెనీలతో వ్యాపారం నిర్వహించకుండా కంపెనీలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఏదైనా చర్యలు చేపట్టి ఉంటే వివరాలు తెలియజేయాలని ఎంపీ గురుమూర్తి కోరారు. అందుకు ఆ శాఖా మంత్రి సమాధానమిస్తూ కంపెనీల చట్టం 2013లోని కంపెనీల రూల్స్ 2016 (సవరించిన రూల్స్ 2019) తో పాటు అలాంటి కంపెనీలను గుర్తించడం ,తొలగించడం కోసం ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ చేపట్టిందన్నారు. వరుసగా రెండు ఆర్థిక సంవత్సరాలకు వారి ఆర్థిక నివేదికలు లేదా వార్షిక రిటర్న్‌లను దాఖలు చేయని వారు కంపెనీల చట్టం ప్రకారం తొలగించబడతారని మంత్రి పేర్కొన్నారు. గత 3 ఏళ్లలో 1,27,952 కంపెనీలు తొలగింపబడ్డాయని మంత్రి చెప్పారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి



ప్రజాశక్తి-ఓజిలి: ప్రేమ కోసం తుదిశ్వాస వరకు మృత్యువుతో పోరాడి ప్రాణాలు విడిచిన ప్రేమికుడు తన ప్రేమను గెలిపించుకోవడం కోసం ఆదివారం కురుగొండ గ్రామంలోని ప్రియురాలు ఇంటి ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి శివతేజ (20) సోమవారం సాయంత్రం మృత్యుఒడికి చేరాడు. కోట మండలం చంద్రశేఖరపురం గ్రామానికి చెందిన శివతేజ కోటలో డిగ్రీ చదువుతున్నాడు. శివతేజకు కురుగొండ గ్రామానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. ఇరువురి ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాలకు తెలియడంతో ఇరువురిని మందలించి వదిలేశారు. ఆదివారం యువతికి నిశ్చితార్థం ఏర్పాటు చేస్తున్నట్లు శివతేజకు తెలియడంతో ఆదివారం తన ప్రేమను ఎలాగైనా గెలిపించుకోవాలని ప్రియురాలు ఇంటి ముందు పురుగుల మందు తాగి ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు. చికిత్స నిమిత్తం ముందుగా గూడూరు , నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శివతేజ పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. 80 శాతం కాలిపోయిన శరీరంతో శివతేజ ప్రేమ కోసం పోరాడి మతి చెందాడు. మతుడు ఇటీవల తన చెల్లెలికి పెళ్లి చేశాడు. చదువు కోసం సినిమా హాల్లో ఆపరేటర్ గా పనిచేస్తూ తల్లికి చేదోడు వాదోడుగా ఉన్న శివతేజ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృత దేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ.దారం ఆదిలక్ష్మి తెలిపారు.

సచివాలయం ఆకస్మిక తనిఖీ



ప్రజాశక్తి-పులిచెర్ల: పులిచెర్ల సచివాలయాన్ని సోమవారం ఎంపీపీ సుగుణమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. అనంతరం సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో హౌసింగ్ నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉగాది నాటికి హౌసింగ్ పనులు నిర్మాణం పూర్తి చేయించాలన్నారు. బిల్లుల చెల్లింపులు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వివిధ దశలో నిర్మాణాల్లో ఉన్న లబ్ధిదారుల జాబితాను పరిశీలించి పూర్తి చేయించే బాధ్యత వాలంటీర్లు, సచివాల సిబ్బందిదేనని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, ఉప సర్పంచ్ ప్రభాకర్, నాయకులు ఆనందరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.